## :: " శ్రీమద్భగవద్గీత " - శ్రీ అన్నమాచార్య సంకీర్తన :: (22.01.2021)

**01.** పల్లవి : పరమ పురుషుడు గోపాల బాలుడైనాడు ।
మురహరుడు ఎదుట ముద్దుగారీ నిదివో ॥ ॥ పరమ ॥

**02.** చరణం : వేద పురాణములలో విహరించే దేవుడు ।
ఆదిమూలమైనట్టి అల బ్రహ్మము ।
శ్రీదేవి పాలిట చెలగే నిధానము ।
సేదదేరి యశోదకు శిశువాయ నిదివో ॥ ॥ పరమ ॥

**03.** చరణం : మొక్కేటి నారదాదుల ముందరి సాకారము ।
అక్కజపు జీవులలో అంతర్యామి ।
గక్కన బ్రహ్మకొడుకుగా కన్న పరమము ।
అక్కరతో వెన్నముచ్చై ఆటలాడీ నిదివో ॥ ॥ పరమ ॥

**04.** చరణం : దేవతల గాచుటకు దిక్కైన విష్ణుడు ।
భావములు ఒక్కరూపైన భావతత్త్వము ।
శ్రీ వేంకటాద్రి మీద చేరియున్న ఆ వరదుడు ।
కైవసమై గొల్లెతల కౌగిళ్ళ నిదివో ॥ ॥ పరమ ॥

- - -